విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 14 జులై, 2024. 4పేజీలు

మంత్రి ఆనంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మర్యాద పూర్వకంగా శనివారం నెల్లూరులోని సంతపేటలో ఆనం నివాసానికి ప్రశాంతిరెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డిని సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. కోవూరు నియోజక వర్గంలో ఆలయాల అభివృద్ధి విషయమై ఆనం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, వీరేంద్రనాయుడు, అశోక్‌రెడ్డి, చెంచు కిషోర్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీగా జి.కృష్ణ కాంత్



విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా ఎస్పీగా జి కృష్ణ కాంత్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్త ఎస్పీల బదిలీల్లో భాగంగా ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న ఆరిఫ్ హాఫీజ్‌ను బదిలీ చేశారు. నూతన జిల్లా ఎస్పీగా నియమించిన కృష్ణకాంత్ స్వస్థలంఅనంతపురం జిల్లా, గుత్తిమండలం, ఎస్ఎస్ పల్లె గ్రామం గతంలో ఆయన కర్నూలుజిల్లా ఎస్పీగా పనిచేశారు.

జొన్నవాడ ఆలయంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆకస్మిక తనిఖీ

పార్కింగ్ ఏర్పాట్లపై అసంతృప్తి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెండ్డి జొన్నవాడలోని శ్రీకామాక్షి తాయి ఆలయంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. భక్తులకు అందుతున్న వసతులపై ఆరాతీశారు. భక్తులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. ఆలయ ప్రధాన రోడ్డు కిరువైపులా ఏర్పాటు చేసిన తినుబండారాల బండ్లతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్నారు. ఆలయ సమీపంలో పార్కింగ్ ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. ఆలయ ప్రాంగణంలో లైట్లు, పరిసరాల శుభ్రతపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో భక్తులు ఎక్కడా ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయానికి వచ్చేభక్తుల విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కందుకూరు డిపోకు కొత్త బస్సులు కేటాయింపు

ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి. విజయరత్నం వెల్లడి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోకు ఏడు నూతన బస్సులు త్వరలో రానున్నట్లు ఆర్టిసి రీజినల్ మేనేజర్ జి. విజయరత్నం తెలిపారు. శనివారం ఉదయం కందుకూరు ఆర్టీసీ గ్యారేజీలో తనను కలిసిన విశాలాంధ్ర తో ఆయన మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాకు వంద నూతన బస్సులు వస్తాయన్నారు. దాంతో పాటు కందుకూరుకు కూడా ఏడు సర్వీస్లను కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. కావలి కందుకూరు మధ్య టూ స్టార్ సర్వీస్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కందుకూరు నుంచి నేరుగా నెల్లూరుకు నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలనే సూచనను విశాలాంధ్ర పాత్రికేయుడు చేయగా, దానిని పరిశీలిస్తామని ఆర్ఎం. విజయరత్నం తెలిపారు. అంతకుముందు ఆయన ఆర్టీసీ గ్యారేజీ లోని మెకానిక్లతో సమావేశం ఏర్పాటు చేసి, ఆర్టీసీ అభ్యున్నతికి, ఆదాయ పరిపుష్టికి, మెకానిక్ లు, ఇతర సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్టీసీ ఇన్చార్జి డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసులు అసిస్టెంట్ మేనేజర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

డిఆర్డిఏలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: డిఆర్డిఏలో జరుగుతున్న అవినీతి మీద విజిలెన్స్ ఎంక్వైరీ జరిపించాలని సిపిఐ డిమాండ్ చేసింది. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వాటంబేట నాగేంద్ర మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో శ్రీనిధి పథకం కింద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో పౌల్ట్రీ,గొర్రెలు పెంపకంతో పాటు, చిన్న చిన్న కుటీర పరిశ్రమలకు మిషనరీస్ యూనిట్లను ప్రభుత్వం ద్వారా డిఆర్డిఏ వారికి పంపిస్తే, డి వారు మహిళలకు పొదుపుల ద్వారా యూనిట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ యూనిట్లలో రాపూరు మండలానికి సంబంధించి దాదాపు 50 మంది మహిళలకు గొర్రెల యూనిట్లో మంజూరు పేరుతో డిఆర్డిఏ అధికారుల యొక్క పాత్రతో కాంట్రాక్టర్ శ్రీనివాస్ అనే వ్యక్తి 25లక్షల రూపాయలు ఏవిధమైన ఒప్పందపత్రం లేకుండానే డ్రా చేయడం జరిగింది. ఒక్కోయూనిట్‌కు 50 వేల రూపాయలు చొప్పున 50 యూనిట్లు గొర్రెలకు 25 లక్షల రూపాయలు కేవలం రెండు యూనిట్లు మాత్రమే సరఫరా చేసి మిగిలిన 48 యూనిట్లు గొర్రెలు మంజూరు చేయకుండా డిఆర్డిఏ అధికారులు అండతో ఏవిధమైన ఒప్పంద పత్రం లేకుండానే, మహిళల ఖాతాలో నుంచి 25 లక్షల రూపాయలు డ్రా చేయడం జరిగింది. తీసుకున్న లోన్లు కట్టవలసిగా బ్యాంకు వారు పొదుపు మహిళను సంప్రదించగా అసలు బాగోతం బయటపడింది. డిఆర్డిఏ జిల్లా స్థాయి అధికారులతో ఈ అవినీతితోపాటు అనేక మంది మహిళల వద్ద పౌల్ట్రీ పరిశ్రమకు లైసెన్స్ ఇప్పిస్తానని చెప్పి, చిన్న చిన్న కుటీర పరిశ్రమలకుగాను మిషనరీస్‌ను సబ్సిడీ కింద ఇప్పిస్తానని చెప్పి, ఇతర లోన్లను పొదుపు మహిళలకు ఇప్పిస్తానని చెప్పి ఆశ చూపి సదరు కాంట్రాక్టర్ అయినా శ్రీనివాసు లక్షల రూపాయలను మహిళల నుంచి వసూలు చేసినట్లు తెలుస్తుంది, ఈ అవినీతిబాగోతం మొత్తం బయటపడాలంటే ఈ దీనిమీద తక్షణమే విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి, డిఆర్డిఏ పిడి సాంబ శివారెడ్డిను ఎంక్వయిరీ పూర్తయ్యేంత వరకు తొలగించాలని, రాపూరు ఏపీఎంను సస్పెండ్ చేయాలని, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌కు సంబంధించినటు వంటి సంస్థ యొక్క లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దుచేసి, కాంట్రాక్టర్ శ్రీనివాస్ మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాల తెలిపారు. ఈ కార్యక్రమంలో పిలీలా మోహన్, శ్రీనివాసులు, లక్ష్మయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సోమశిల ప్రాజెక్టు ఆప్రాన్ పనులను వెంటనే చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు ఆప్రాన్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. శనివారం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో జిల్లా అధ్యక్షులు షాన్వాస్ అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య మాట్లాడుతూ సోమశిల డ్యామ్ గోడ పగిలిపోయి చాలా ప్రమాదకరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నదని కనుక కొత్తగా అధికారం చేపట్టినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దానిపైన తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే జాఫర్ సాహెబ్ కాలువ సర్వేపల్లి కాలువలలో పూర్తిగా కుడికలు తీయకుండా వాటిలో నాచు మొక్కలు గుర్రపు డెక్క ఆకులతోపెరిగిపోయినందువలన రైతులకు నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని ఆగస్టునెలనుంచిమొదటి కారు(రబి) ప్రారంభమవుతుందని సెప్టెంబర్ నెలలో నార్లు పోసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు కనుక ప్రభుత్వం వెంటనే సోమశిల కాలువ మరమ్మతులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఅలాగేరానున్నటువంటి రబిసీజన్ రైతులకుఅన్నిరకాల విత్తనాలు అందించాలని నెల్లూరు జిల్లాలో మొత్తం దాదాపుగా ఏడు లక్షల ఎకరాలకు పైగా వారిని వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు కనుక దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ జలవనరుల శాఖ సంయుక్తంగా రైతాంగానికి అవసరాలకు కాలువలలో కూడికలు తీయించి మరమ్మత్తులు పూర్తి చేయాలని ప్రస్తుత తరుణంలో వాతావరణ పరిస్థితులు కూడా అంత అనుకూలంగా లేవని రాత్రికి రాత్రి ఒక్క రోజు లోపల వర్షాలు పడటంతో కాలువలలో పూడిక తీయకపోతే నీళ్లు ఏరులై వృధా అయిపోతుందని రైతాంగానికి తీరని నష్టం ఏర్పడుతుందని దానిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన అన్ని పనులు చేపట్టాలని ఈ సందర్భంగా రమణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. జిల్లాఅధ్యక్షులు షన్వాజ్ మాట్లాడుతూ జిల్లాలోని ఆ పనికి ఆహార పథకాలు పథకం కింద అధికారులు కాలువలలో పూడికతీ పేరుతో లక్షలాది రూపాయలను బిల్లులు చేసుకుని కేవలం 10 నుంచి 20 శాతం మాత్రమే పనులు పూర్తిచేశారని నామమాత్రంగా పనులు పూర్తి చేయడం వలన కాలువలో ఎక్కడికి ఎక్కడ గుర్రపు డెక్క ఆకులు అల్లుకుపోయాయని దీనివల్ల రైతాంగం పలు ఇబ్బందులు ఎదుర్కొంటుందని దీనిపైన కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తగు విచారణ జరిపి అధికారులపై తగిన చర్య తీసుకోవాలని అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన కాలువలు అన్నిటిని శుభ్రపరిచి రైతాంగానికి అవసరమైన మేరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటిని విడుదల చేసేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీలు ఎటువంటి రాయితీలు అధిక శాతం రైతులకు అందలేదని కనుక వాటన్నిటిని కూడా ఈ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే రాజగోపాల్, వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ, ఏసోబు, ముదివర్తి మస్తాన్ బాబు లతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ని కలిసిన

ఏపీ హంస నాయకులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రెటరి కమల్ కిరణ్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేయడమైనది. ఏపీహంస జిల్లా కార్యవర్గ సభ్యులు కోవూరు తాలూకా, బుచ్చిరెడ్డిపాలెం తాలూకా ఇందుకూరుపేట తాలూకా పరిధిలోని ఉద్యోగ సంఘనాయకులు కలిసి పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

జిపిఎస్ అమలు జీవో విడుదలను విరమించుకోవాలి

ఆర్ వి రమణ ఎస్టియు రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లి : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని ,ఇప్పుడు బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని ఆర్ వి రమణ ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఒక ప్రకటనలో ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం. అధికారులు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని ,తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లే అవుట్ నందు ఉన్న వివేకానంద మున్సిపల్ హై స్కూల్ నుండి 11 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. వీరందరూ ఇడుపులపాయ, శ్రీకాకుళం, నూజివీడు ట్రిపుల్ ఐటీ కాలేజిల్లో చేరనున్నారు. ఎంపికైన వారిలో దీక్షిత, హేమమాలిని, ఖ్యాతి శ్రీ, లక్ష్మి, మహర్షిక, హరిత, తేజవర్ధన్, గణేశ్వరి, రాకేష్, రాగిణి, ధనలక్ష్మి లు ఉన్నారు. ఎంపికయిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర బాబు, వార్డు కౌన్సిలర్ శివయ్య, ఉపాధ్యాయులు శుభాభినందనలు తెలిపారు.

పాదయాత్రను ప్రారంభించిన కావలిఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: టీడీపీ సీనియర్ నాయకులు తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్ర నుఎమ్మెల్యేకావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు.. స్థానిక నాయకులుఎమ్మెల్యేకి ఘనస్వాగతంపలికారు. ముందుగా కచ్చేరిమిట్టలోని వెంకటేశ్వర స్వామి గుడిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం కచ్చేరిమిట్ట వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి వరకు తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్రలో ఆయన పాల్గొని ట్రంక్ రోడ్డు వరకు నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, కావలి ఎమ్మెల్యేగా నేను గెలవాలని తిరివీధి ప్రసాద్, యువ నాయకుడు భీమవరపు బాలాజీ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పాదయాత్ర పూర్తి కావాలని కోరుకుంటున్నానని ప్రకృతి కూడా వారికి సహకరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

రీజనల్ వాటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-నెల్లూరు: ఆర్డబ్ల్యూఎస్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు శనివారం నెల్లూరు రామకోటయ్య భవన్లో(సిపిఐ కార్యాలయం) జరిగిన రూరల్ వాటర్ వర్కర్స్ యూనియన్గౌరవఅధ్యక్షులుగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, అధ్యక్షులుగా దాసరికృష్ణ,(పధానకార్యదర్శిగా నాగిశెట్టి రామయ్య, కోశాధికారిగా దగ్గోలు హజరత్‌లతోపాటు ఇద్దరు ఉపాధ్యక్షులు ఇద్దరు సహాయ కార్యదర్శి ముగ్గురు వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్ను కోవడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన

సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యవ ాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్వర్కర్ల సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వారికి పీఎఫ్, ఈఎస్ఐ వసతి కల్పించాలని అదేవిధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా వారు మండలానికి ఒకరు చొప్పున పని చేస్తుండడంతో వేసవికాలంలో పలు ప్రాంతాలలో బోర్లు రిపేరు రావడంతో ఒక చోట నుంచి మరొక చోటికి వెళ్లాలంటే వారు తమ సామాగ్రిని తీసుకొని వెళ్లడానికి వారికి అధిక భారం అవుతుందని అందుకు ప్రభుత్వం వారికి రవాణా వసతి లేదా అందుకు సంబంధించి అదనముగా నిధులు కూడా మంజూరు చేయాలని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఓ నిర్ణయం తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 48 మండలాలకు చెందినవారు పాల్గొన్నారు

గ్రామ సభలు

విశాలాంధ్ర-రామసముద్రం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు శనివారం నుండి రామసముద్రం మండలంలో గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. 2023 ఏప్రిల్ ఒకటి నుండి 2024 మార్చి 31 వరకు చేసిన పనులకు సామాజిక తనిఖీ లు జరిగాయి దీంతో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం ఐదు కోట్ల 90 లక్షల రూపాయలకు పనులు జరిగినట్లు ఏపీవో గౌరీ శంకర్ తెలిపారు శనివారం మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీలోని తిరుమల రెడ్డి పల్లి సచివాలయంలో గ్రామ సభ జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప నాయుడు ఎంపీటీసీ రెడ్డప్ప పంచాయతీ సెక్రెటరీ సాంబమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ గణేష పాల్గొన్నారు.

మంత్రి ఆనంను కలిసిన ఏపి హంస నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ హెల్త్అడ్మినిస్ట్రేషన్ మెడికల్, సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్ గౌరవఅధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు,ఆర్ ఇందిరా, పరిమళ గార్ల నేతృత్వంలో కలిసి వైద్య ఆరోగ్య శాఖలోని కొన్ని సమస్యలపై చర్చించడం జరిగింది. ఏఎన్ఎంలకు విపరీతంగా యాప్స్ పెంచడం వల్ల ఫీల్డ్ లో మంచిగా ఆరోగ్య సేవలందించలేక పోతున్నారని ఈ యాప్స్ తగ్గించాలని. ఫీల్డ్ సిబ్బందికిఎఫ్ఆర్ఎస్ మినహాయింపు ఇవ్వాలని 143 జీవో రేషనైజేషన్ ప్రక్రియ పై చర్చించి నిర్ణయం తీసుకుని ఉద్యోగులు పనిచేసే చోట జీతంవచ్చేటట్టుచూడాలని. చిన్న చిన్న కారణాలతో 20 సంవత్సరాలుగా సేవలందించి రెగ్యులర్ కానీ కాంట్రాక్టు ఉద్యోగులును రెగ్యులర్ చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలోని ఏఎన్ఎంలు హెచ్వీలు పిహెచ్ఎన్లకు ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హంస జిల్లా నాయకులు ఎస్కే జలీల్ అహ్మద్, ఆసియా బేగం, సుమతి,అరుణారాణి,విజయ బెనర్జీ,గౌస్బాషా, మాధవరావు, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, రాజ్యలక్ష్మి, ప్రసాద్, వేణు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

అమ్మకు వందనం కాదు వంచన: కాకాణి

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, రాజ్యాంగం మారుతుందని అనుకోవడం లేదు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు చూస్తుంటే ఎప్పుడు లేని సంప్రదాయాలను రాష్ట్రంలో తీసుకువస్తున్నారు.వైసీపీ నేతలు, కార్యకర్తలు సానుభూతి పరులపై కేసులు నమోదు చేస్తున్నారు.చివరకు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పైనకేసునమోదు చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచినప్పటి నుంచి రఘురామ కృష్ణంరాజు ముఖ్యమంత్రితో పాటు, ప్రభుత్వంపై, పార్టీపై విమర్శలు చేశారు.ఆయనపై వచ్చిన ఆరోపణలతో సిఐడి కేసు నమోదు చేసి, విచారించింది. రఘురామ కృష్ణంరాజు పై ఎటువంటి దాడి జరగలేదని సాక్షాత్తు విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది.మూడు సంవత్సరాల క్రితం జరిగిన పాత కేసులో జగన్మోహన్ రెడ్డిని చేర్చి, కక్షపూరితంగా కేసు నమోదు చేశారు.ఇప్పుడు కేసులు నమోదు చేయడాన్ని చూస్తేరాజకీయ కక్ష సాధింపు అని స్పష్టంగా కనబడు తుంది. ఇది కేవలం దురుద్దేశంతోనే కేసునమోదుచేసింది.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై,దూరాగతాలపై చంద్రబాబు బాధ్యత వహిస్తారా! ఒక దుష్ట సంప్రదాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది.జూన్ 4 న ఎన్నికల ఫలితాలు వస్తే,జూన్11న ఈమెయిల్లోరఘురామకృష్ణంరాజుఫిర్యాదుచేశారు. పోలీసులు జూన్ 10వ తేదీన అనగా ఒక రోజు ముందే లీగల్ ఒపీనియన్ తీసుకున్నారు.దీన్ని బట్టి చూస్తే జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీచేస్తున్నకుట్రఅర్థమవుతుంది.పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం ఇస్తానని చంద్రబాబు చెప్పారు. కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా, ప్రతి బిడ్డకు సంవత్సరానికి15 వేలు చొప్పున తల్లికి వందనం ఇస్తానని ఎన్నికలసభల్లోహామీ ఇచ్చారు.సూపర్ సిక్స్ లో ఒక్కో పథకానికి ప్రజలకు ఇచ్చిన హామీలకు భిన్నంగా తూట్లు పొడుస్తున్నారు. తల్లికి వందనం జి.ఓ.జారీ చేసి, ప్రతి బిడ్డకు 15 వేలు కాకుండా,ఆధార్ కార్డు వివరాలు ఇవ్వాలని కోరారు. దీనిపై వై.సి.పి.నేతలు ప్రశ్నిస్తే, ఇప్పుడు ఇంకా మార్గదర్శకాలు ఇవ్వాలని చెబుతున్నారు. సంవత్సరానికి ప్రతి తల్లి కి లేదా.సంరక్షకుడికి మాత్రమే 15 వేలు ఇస్తామన్నారు. విద్యార్థులకు, తల్లులకు ఆధార్ లింక్ చేసే పద్ధతి ఎప్పటి నుంచో ఉంది. ఇప్పటికైనా, ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం ఇస్తారో లేదో స్పష్టం చేయాలిజగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే, ఈ సమయానికే అమ్మ ఒడి కింద ఆర్థిక సహాయం అందేది. చంద్రబాబు అంటేనే మోసం అని రుజువైంది.ఉచిత ఇసుక.అని చెప్పారు.. వై.సి.పి.హయాంలోరూ.3 వేలు పడేది.ఈ ప్రభుత్వంలో ఇప్పుడు యూనిట్ కు 3 వేల 200 పడుతోంది.ఎన్నికల ఫలితాల తర్వాత స్టాక్ పాయింట్లలోని ఇసుకను టిడిపి నేతలు దోచుకున్నారు.శ్వేతపత్రాల్లోఅన్నీఅవాస్తవాలు చెబుతున్నారు.విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలోచెప్పారు.ఇప్పుడు దానిపై చంద్రబాబు మాటను దాటవేస్తున్నారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించము అని చంద్రబాబు స్పష్టత ఇవ్వాలన్నారు. లోకేష్ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యా శాఖకు చెందినదే తల్లికి వందనం పథకం.పవన్ కళ్యాణ్ కూడా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు ఆయన కూడా ఈ విషయం పై స్పందించాలన్నారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకోవాలని గోవర్ధన్రెడ్డి డిమాండ్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలిలో మండల వాసికి చోటు

విశాలాంధ్ర -మర్రిపాడు: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలిలో నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల వాసికి చోటు దక్కింది. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మరిపాడు మండలం రాంపల్లి గ్రామానికి చెందిన శేషం సుదర్శన్ ను ఏపీ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రెసిడెంట్ బుల్లా రాజారావు ఉత్తర్వులు అందజేశారు. సుదర్శన్ గతంలో జిల్లాలో ఎంత ప్రతిష్టాత్మకైనా డీవీఎంసీ గా మూడు సంవత్సరాలు సేవలు అందించారు.

శేరినా మృతికి కారకులైన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-రాపూరు : దక్కిలి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తర గతి చదువుతున్న అరసనపల్లి శేరినా మృతికి కారకులైన గురుకుల పాఠశాల సిబ్బందిపై కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా గురుకులాల యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసు కోవాలని, పిల్లలకు జ్వరం వచ్చిన వెంటనే వారి తల్లిదండ్రులకు తెలియపరచాలని వారు వచ్చేలోపు వైద్య పరీక్షల చేయించాలని వారి నిర్లక్ష్యం కారణంగా ఒక పసిపాప ప్రాణం పోవడం చాలా దురదృష్టకరమని, గురుకులంలోనే వార్డెన్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ తెలియజేసారు.

కోనో కార్పస్ చెట్లతో పర్యావరణానికి ముప్పు

- ఊపిరితిత్తులు, చర్మ సమస్యలు - పవన్ కళ్యాణ్ సూచనతో నిర్మూలనకు శ్రీకారం

విశాలాంధ్ర - కొండాపురం :: పట్టణ సుందరీకరణ కోసం నాటిన కోనోకార్పస్ మొక్కలు ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్నాయి. వృక్షశాస్త్ర పరిభాషలో కోనోకార్పస్ గా పిలవబడుతున్న ఈ మొక్కను మన రాష్ట్రంలో ఏడాకుల చెట్టు అని పిలుస్తున్నారు. సామాన్యులు మాత్రం దీనిని డెవిల్ ట్రీ గా నామకరణం చేసి పిలుచుకుంటున్నారు. అందం, ఆకర్షణ, చక్కని పచ్చదనం కలిగి వేగంగా, ఏపుగా పెరిగే కోనో కార్పస్ మొక్కలు గార్డెనింగ్ కు అనుకూలంగా ఉంటాయని పట్టణాలు, నగరాలలో విరివిగా నాటారు. ఈ మొక్కల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని వృక్ష శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ మొక్కల పుష్పం నుండి వెలువడే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకోశ, ఆస్తమా సమస్యలు వస్తాయని తేలింది. ఈ మొక్కల వల్ల పక్షులు, కీటకాలకు ఎలాంటి ఉపయోగం లేదు. ఈ మొక్కలపై ఏ పక్షులు కూడా గూళ్ళు కట్టుకోవు, నివసించవు. జంతువులు కూడా వీటి ఆకులను ముట్టవు. పలు రాష్ట్రాలు ఈ మొక్కల పెంపకాన్ని నిషేధించాయి. మన రాష్ట్రంలో కూడా అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల జరిపిన సమీక్షలో కాకినాడ నగర పరిధిలో ఉన్న చెట్లను తొలగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కోనో కార్పస్ మొక్కలను తొలగించడం, పెంపకాన్ని నర్సరీలలో నిషేధించడం చేయాలని ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో అడ్మిషన్లు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నగరంలోని డాక్టర్.ఎస్పీబాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికివివిధ కోర్సులలోప్రవేశాలకుఅడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సిజ్యోతిర్మయిఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తు రుసుము50/-రూపాయలు చెల్లించి పాఠశాలలో అందుబాటులోనున్న గాత్ర సంగీతం, వయోలిన్, భరతనాట్యం, మృదంగం, డోలువంటి విభాగాలలో చేరవచ్చని ఆమె తెలిపారు. నాలుగేళ్ల కాల పరిమితితో సర్టిఫికెట్ కోర్సు,అలాగే సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల కాల పరిమితితో డిప్లొమా కోర్సు చేయటానికి అర్హులని ఆమె వివరించారు. సర్టిఫికెట్ కోర్సులో చేరేందుకు 01.07. 2024 నాటికి పది సంవత్సరాల వయసు నిండి ఉండాలన్నారు. విద్యార్థులు, గృహిణులు,ఉద్యోగులకుఅనువైనసమయాల్లోనే పాఠశాలలో శిక్షణ ఉంటుందని ఆసక్తి కలవారు ఇతర వివరాలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపానగల డిఎస్ఆర్ కళ్యాణ మండపం ప్రక్కన గల డాక్టర్.ఎస్పీబాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత, నృత్యపాఠశాల, నెల్లూరు నందు దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన తాసిల్దార్

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలం పరిధిలోని కొండాయ పాలెం మజారా ప్రభుత్వ భూముల్లో బినామీ పట్టాలు పొందిన వారిపై చర్యలు తప్పవని తాసిల్దార్ నెహ్రూ బాబు హెచ్చరించారు. శనివారం మీడియాలో వచ్చిన కథనాల మేరకు స్పందించిన తాసిల్దార్ ఆత్మకూరు ఆర్డీవో హేమలత ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను తనిఖీ చేశారు. రికార్డులు పరంగా పరిశీలించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే నెంబర్ల ప్రకారం ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి తక్షణమే నివేదికలు తయారు చేయాలని వీఆర్వో వెంకట్ సర్వేయర్ మీరావలి లను ఆదేశించారు. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నివేదికలను ఆర్డిఓ ఆదేశాల మేరకు తయారుచేసి జిల్లా కలెక్టర్ కు పంపుతామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

గురుకుల విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలం అనకాపల్లి, రామన్న పాలెం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాల లో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఖో ఖో కబడ్డీ, వాలీబాల్ ,బ్యాడ్మింటన్ పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సిబ్బంది సమాజం పట్ల ఎంతో శ్రద్ధతో పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. క్రీడలు వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ,శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని చెప్పారు. విద్యార్థులకు ప్రతిరోజు క్రీడలు, యోగ, వ్యాయామం లాంటివని అవసరమన్నారు. ఈ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు, ఎటువంటి ఒత్తిడి అయినా తట్టుకునే సామర్థ్యం, పోరాట పటిమ కలుగుతాయి అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో రెండు శాతం కోటా ఉంటుంది అని తెలియజేశారు. ప్రతి విద్యార్థి కి చదువుతోపాటు, ఆటలు పోటీ, వ్యాయామం కూడా అవసరం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది నిత్యం, పేద ప్రజల అభ్యున్నతకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ... మంచి పేరు సంపాదించారని తెలియజేశారు. నేటి సమాజం లో మహిళలు ఎలా అభివృద్ధి చెందాలి. చట్టాలపై అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు చేపట్టడం. కంప్యూటర్ యుగంలో మానవత్వం ఎలా పెంపొందె విధంగా అవగాహన పరచడం, సేవా కార్యక్రమాలు, ఆర్థికంగా ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు అవగాహన, క్రీడలు ,వ్యాయామం, ఆటలు పోటీలు నిర్వహించడం లో మంచి పేరు సంపాదించిన ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సిబ్బందికి మేము ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సిబ్బంది ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ కు, వ్యాయామ ఉపాధ్యాయులు అప్పారావు, ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం

-ఐలాపురం భాస్కర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చదువుతోనే నేటి విద్యార్థులు అత్యున్నత స్థానాలకు చేరుకుంటారని నెల్లూరు జిల్లా కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. నెల్లూరు రూరల్నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు లోని కుమ్మర శాలివాహన సంఘం కళ్యాణమండపంలో శనివారం శాలివాహన పిల్లలకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. కుమ్మర కులస్తులు అందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన పిలుపునిచ్చారు. కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ 2013 సంవత్సరం నుంచి పదవ తరగతి, ఇంటర్లో 75% మార్కులు సాధించిన విద్యార్థులకు క్రమం తప్పకుండా ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామన్నారు ఈ ఏడాది 150 మంది పదవ తరగతి విద్యార్థులకు 75మంది ఇంటర్ విద్యార్థులకు మొత్తం 225 మందికి ప్రతిభా పురస్కారాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర నేత జరుగుమల్లి శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా అధ్యక్షులు బి, శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు, రాష్ట్రకార్యనిర్వాహణ కార్యదర్శి మొగిలిచర్ల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెల్లూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ దేవస్థానం నకు శనివారం భక్తులు పోటెత్తారు ఉపకమీషనర్, ఆలయకార్యనిర్వాహనాధికారి కె. బి. శ్రీనివాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. ఎస్ ఐ బాలుమహేంద్ర నాయక్ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. శనివారం భక్తుల నుంచి వచ్చిన ఆదాయం వివిధ రూపాలలో రూ11.28462 వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఏబీ శ్రీనివాసరావు తెలియజేశారు

పెంచలకోనలో కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 అభిషేకం,గం.10.30.కి కళ్యాణోత్సవం సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె.విజయసాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది.

వైభవంగా శ్రీమహావిష్ణువుకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీఅయ్యప్ప దేవాలయంలో శనివారం ప్రత్యేకంగా శ్రీ మహావిష్ణువుకు ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాల నడుమ వైభవంగా అభిషేకాలు నిర్వహిం చారు. భక్తులు కన్నుల విందుగా శ్రీ మహావి ష్ణువు దర్శించుకోని, శ్రీ మహావిష్ణు వును,శ్రీ ఆది లక్ష్మిదేవిని, శ్రీ అయ్యప్ప స్వామిని,శ్రీ విఘ్నేశ్వరని, శ్రీ సుబ్రమ ణ్యం స్వామిని,క్షేత్ర పాలకుడైన అభ యాంజనేయ స్వామినిదర్శించుకోని తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీక రించా రు.ఆలయంలో శనివారం శ్రీ మహావిష్ణువుకు,శుక్రవారం శ్రీ ఆది మహాలక్ష్మి దేవికి,బుధవారం శ్రీ అయ్యప్ప స్వామికి,శ్రీ విఘ్నేశ్వరుని కి,మంగళ వారంశ్రీ సుబ్రమణ్యం స్వామికి,శ్రీ అభయాంజనేయుకి,ప్రతివారం జరుగుతున్నాయన్నారు.

In the court of the Hon'ble I st Addl Dist Judge, Kadapa.
M.V.O.P.No. 506/2022
Dasari Vijayamma & 3 Others
Petitioners
V/S
K.chenchaiah, s/o Subba iah. aged about 36 years Hindu, Milk Tank Driver. R/o Thatipati (vi&Po), Podalakuru (M.D), SPSR Nellore Dist.
-Respondents No 3
Notice
ఇందు మూలంగా తెలియజేయడమేమనగా, పై వాది యొక్క భర్త పై ప్రతి వాది యొక్క పాల ట్యాంకు యాక్సిడెంట్‌లో చనిపోయినందునకు గాను పై వాదులు, పై ప్రతివాది పైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 12-8-2024వ తేదీన ఉన్నది. కావున పై ప్రతివాది 12-8-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టునందు వకీలు ద్వారా గానీ. లేక ఖుద్దున గానీ, హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలె యును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
పి. శ్రీకాంత్‌రెడ్డి
అడ్వకేట్, కడప

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా కోనేరు మార్కెట్

-చైన్ స్నాచింగ్ తరహాలో..మొబైల్ ఫోన్ దోపిడీ -వ్యాపార దుకాణాల వద్ద మాదకద్రవ్యాల సీసాలు -రాత్రి అయితే ఆకతాయిల ఆగడాలు -హడలిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ సమీపం లోని, (కోనేరు ప్రాంతం) వద్ద నిర్మిస్తున్న ఆకుకూరలు, పూలు, పండ్ల మార్కెట్ దుకాణాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. నెల్లూరు నగరంలోని నడిబొడ్డు ప్రాంతం ఏసీ కూరగాయల మార్కెట్, కోనేరు వద్ద నిర్మిస్తున్న దుకాణాల సముదాయాల ప్రాంతం, ప్రతినిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఒకే చోట ప్రజలకు లభ్యమవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోనేరు ప్రాంతం వద్ద దుకాణాల నిర్మాణాలు చేపట్టింది. సుమారు 150 నుంచి 170 దుకాణాల వరకు నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. అందులో 90 శాతం దుకాణాలు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం నిర్మాణ దశలో ఉన్నాయని సమాచారం. ఆ దుకాణాలను పూర్తిస్థాయిలో నిర్మించి వ్యాపారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దుకాణాలకు మరోవైపున ఖాళీగా ఉన్న ప్రాంతంలో కూరగాయలు, ఆకుకూరలను రైతులు, వ్యాపారులు ప్రజలకు విక్రయిస్తుంటారు. అటువంటి దుకాణాల సముదాయాల వద్ద రాత్రి అయితే ఆకతాయిల ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని అక్కడ రైతులు, వ్యాపారులు వాపోతున్నారు. ఆ దుకాణాల సముదాయాల వద్ద రాత్రిపూట ఆకతాయిలు మాదకద్రవ్యాలైన మత్తు పదార్థాలను, మద్యాన్ని సేవిస్తూ, ఇంజెక్షన్ల ద్వారా వినియోగిస్తున్నారని సమాచారం. ఆ విధముగా వినియోగించిన మత్తు పదార్థాల ద్రవ పదార్థాల బాటిళ్లు, మత్తుకు ఉపయోగించేవి (సీసాలు) ఆ దుకాణాల వద్ద దర్శనమిస్తుండడం భయాందోళనలకు గురి చేస్తున్నాయని అక్కడి వ్యాపారులు, రైతులు వాపోతున్నారు. గతంలోనూ వాహనాలు చోరీకి గురైనట్లు అక్కడ వ్యాపారులు తెలుపుతుండడం గమనార్హం. ఈ క్రమంలో గురువారం రాత్రి సమయంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం పై, ఆ దుకాణాల సముదాయాల వద్దకు వచ్చి, అక్కడ ఉన్న వ్యాపారి అత్తిపాటి వెంకటేశ్వర్లు వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను చైన్స్ స్నాచింగ్ తరహాలో దోచుకుని వెళ్లినట్లు సమాచారం. ఈ మొబైల్ దోపిడీ విషయమై విఆర్ సి సెంటర్లోని (చిన్న బజార్) పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని మార్కెట్ వ్యాపారులు, రైతులు కోరుతున్నారు.

చైన్స్ స్నాచింగ్ తరహాలో మొబైల్ లాక్కొని వెళ్లారు.. బాధితుడు (వ్యాపారి) అత్తిపాటి వెంకటేశ్వర్లు

బుచ్చిరెడ్డిపాలెం, సంఘం మండలం అనసూయ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాను. కూర మామిడి కాయలను విక్రయిస్తుంటాను. గురువారం రాత్రి వ్యాపార నిమిత్తం కోనేరు మార్కెట్ ప్రాంత సమీపంలో వేచి ఉన్నాను. తోటి వ్యాపారులు కూత వేటు దూరంలో ఉన్నారు. అయినప్పటికీ ఇద్దరు యువకులు స్పీడుగా ద్విచక్ర వాహనంపై వచ్చి తన జేబులోనున్న ఎమ్ఐ మొబైల్ ఫోన్ ను లాక్కొని పరారయ్యారు. తాను కేకలు వేసే సమయం కూడా ఇవ్వకుండా మెరుపు వేగంతో మొబైల్ను దోచుకుని వెళ్లిపోయారు. జరిగిన సంఘటనపై విఆర్సిసెంటర్ సమీపంలోని(చిన్న బజార్) పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశాను. పోలీసులు జరిగిన సంఘటనపై నాకు న్యాయం చేసి, రక్షణ కల్పించండి ఆకతాయిల ఆగడాలను అరికట్టాలి..

కలివి సురేష్, కూరగాయల వ్యాపారి

కోనేరు మార్కెట్ సమీపంలో రాత్రి అయితే ఆకతాయిల ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా ఉంది. ముఖ్యంగా యువకులు మాదక ద్రవ్యాలైన మత్తు పదార్థాలను, మద్యాన్ని, ఈ దుకాణాల సముదాయాల వద్ద వినియోగిస్తుండడం భయాందోళనలకు గురిచేస్తుంది. కూరగాయలు, ఆకుకూరలను విక్రయించే రైతులు, వ్యాపారులు రాత్రిపూట మార్కెట్ కు చేరుకుంటారు. సుమారు మూడు గంటల సమయంలో సరుకు (కూరగాయలు, ఆకుకూరలు) విక్రయాలు సాగిస్తుంటారు. ఈ ఆకతాయిల వల్ల వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు. ఆకతాయిల నుంచి పోలీసులు రక్షణ కల్పించాలన్నారు.

చికిత్స పొందుతూ గురుకుల పాఠశాల విద్యార్థి మృతి

గురుకుల పాఠశాల ఎదుట ఎఆర్పిఎస్ ఆందోళన

విశాలాంధ్ర-రాపూరు : డక్కిలిలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న రాపూరు చెందిన అడసన పల్లి రవి మాధవి కుమార్తె షరీనా జ్వరంతో వారం రోజుల నుండి బాధ పడుతుండడంతో జ్వరం మాత్రలు ఇస్తువచ్చారు. జ్వరం తగ్గకపోవడంతో తల్లిదండ్రులకు తెలియజేయడంతో రాపూరులో ఆసుపత్రికి తీసుకెళ్లగా డెంగ్యూ జ్వరమని పాప పరిస్థితి విషమంగా వుందని తెలియజేయడంతో చెన్నైకు తీసికెళ్లడం జరిగింది. చెన్నైలో చికిత్స పొందుతూ పాప మృతి చెందింది. గురుకుల పాఠశాల అధికారి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే పాప మృతి చెందిందని గురుకుల పాఠశాల ఎదుట ఎంఆర్ పిఎస్ నాయకులు, బంధువులు ఆందోళన చేపట్టి డక్కిలి పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

వెంకయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారికి శనివారం సంద ర్భంగా క్షీరభిషేకం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఉభయ దాతలుగా గంధల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మ వ్యవహరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఇసుక దామర్ల పంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పుటేరు వాగు నుండి ప్రకాశం జిల్లా కంబాలదిన్నె గ్రామానికి చెందిన ఐదు ట్రాక్టర్లు ఒక జెసిబిని శనివారం ఎస్సై మహేంద్ర తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నాడు వీరిపై కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు

తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లాకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచిన వారిని, మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం శాయశక్తుల శ్రమించిన వారిని గుర్తించి వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్, పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారని మోషే తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.

'దిల్ సేకరోబాత్, భగవాన్కే సాథ్'

కాంపైన్ ను ప్రారంభించిన ఐటిసి మంగళ్ దీప్

విశాలాంధ్ర-నెల్లూరు : భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐటిసి మంగళ్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' ను అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్ ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ అగరబత్తి బిజినెస్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు.ఇది మనస్పూర్తిగా సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తులమధ్య ఉన్న సంబంధంలాగామనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు. ఈ కాంపైన్, బ్రాండ్ కొత్త స్థానం అనుసరి స్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు,నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలుఉంటాయన్నారు.ఈ కాంపైన్ను లక్ష్య భరితమైన ప్రేక్షకులవద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్తయాడ్ను ఐటిసి మంగళ్దీప్ విడుదల చేసిందన్నారు. ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ విడుదల చేసిందన్నారు.ఈ కొత్త స్థానం గురించిప్రచారం చేయడానికి సోషల్మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల్య

లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకు ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: మండలంలోని అయ్యో వారి పల్లె పంచాయతీలో శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ దేవస్థానం పరిధిలో 9 కోట్లతో రిటైనింగ్ వాల్, కింది నుంచి పైకివెళ్లే మెట్లు అభివృద్ధి చేయడం, మెట్లు పైన రూఫ్ వేయడం తదితర అభివృద్ధి పనులు రెండేళ్లుగా సాగుతుండడంపై డిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావును ఎమ్మెల్యే ప్రశ్నించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవస్థానం ఎదురుగా షాపులను అద్దెకు తీసుకున్న వ్యాపారులు, రోడ్లపైకి వచ్చి బల్లలు,షామియానాలు ఏర్పాటు చేయడాన్ని ఎమ్మెల్యే గమనించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా, వ్యాపారాలను రూములలో మాత్రమే చేసుకోవాలని దుకాణదారులకు సూచించారు.అలాగే ఖాళీగా ఉన్న దుకాణాలకు వేలంపాట నిర్వహించి అద్దెలకు ఇవ్వాలని అధికారులకు సూచించారు.శివాలయం పక్కన ఎత్తుగా ఉన్న మెట్లను సరిచేయడంతో పాటు పైన రూఫ్ వేయించాలని చెప్పారు భోజనప్రసాదం తయారుచేసే హాల్, డైనింగ్ హాల్, ఇతర ప్రాంతాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రసాదం వడ్డించే విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష గుర్రం మాల్యాద్రి ఓలేటి.నరసింహం కామినేని వీరయ్య పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.